

సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ ఆసిఫాబాద్ అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- సభాప్రాంగణం పరిశీలన

ఆసిఫాబాద్, నవంబర్ 2: రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ ఎన్నికల పర్యటనలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జడ్పీ చైర్‌పర్సన్, అభ్యర్థి కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన ఉన్న స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్లలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. రాష్ట్రంలో వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు వెంకన్న, నాయకులు కోవ సాయినాథ్, భీమేశ్, శ్రీనివాస్, ఖా సీం, బలరాం, అహ్మద్, పోశన్న, బండి సాయి, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కార్డెన్ సర్చ్



స్థానికులతో మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

వాంకిడి, నవంబర్ 2: మండలంలోని మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లో గురువారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సవాతి, దాబా, డొంగర్‌గాం, గ్రామాల్లో తనిఖీ చేపట్టారు. గంజాయి రవాణా చేయడం, విక్రయించడం చేయవద్దని ప్రజలకు సూచించారు. ఎన్నికల్లో గ్రామస్తులంతా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మద్యం, డబ్బులు పంచితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

## ఈకేవైసీ చేయించుకోవాలి

వాంకిడి, నవంబర్ 2: మండలంలో పీఎం కిసాన్ పథకానికి ఇప్పటివరకు ఈకేవైసీ చేసుకోని రైతులు తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మిలింద్ కుమార్ తెలిపారు. చాలా మంది రైతులు ఈకేవైసీ నమోదు చేసుకోవడం లేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకోని రైతులు ఇప్పటికైనా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఈకేవైసీకి సంబంధించిన వివరాల కోసం వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించినట్లయితే రైతులకు అన్ని వివరాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

## వారసంతలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నాయకులు

రెబ్బెన, నవంబర్ 2: గోలేటి గ్రామ పంచాయతీలో ప్రతి గురువారం జరిగే వారసంతలో గోలేటి సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్లు సొసైటీ సభ్యులు వసీం, మొయిజ్, భరత్, సైఫ్ తెలిపారు. ప్రతి గురువారం సంతకు వివిధ ప్రాంతాల నుంచి చాలా మంది వస్తుంటారని వారు ఆకలితో బాధపడవద్దని, అన్నదానం ఏర్పాటు చేసి కడుపు నిండా భోజనం పెడుతున్నట్లు వారు తెలిపారు.

## విధుల నుంచి మినహాయింపునివ్వండి

ఆసిఫాబాద్, నవంబర్ 2: ఎన్నికల విధుల్లో దివ్యాంగులు, అనారోగ్య కారణాలతో బాధపడేవారు, తల్లులు, గర్భిణులకు మినహాయింపునివ్వాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఆడె ప్రకాశ్ గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా కోణంలో వారికి విధులు కేటాయించవద్దని అందులో కోరారు.



కెరమెరి: సుల్తాన్‌గూడలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పోస్టర్లతో యువకులు



రెబ్బెన : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి

**ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి**

రెబ్బెన, నవంబర్ 2: మరోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. రెబ్బెన మండలానికి చెందిన పలువురు గురువారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు చేస్తున్న అభివృద్ధిని చూసే పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలవబోతున్నదని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి జరగడం ఖాయమన్నారు. రెబ్బెన మండల నాయకులు మోడెం చిరంజీవిగౌడ్, బొమ్మినేని శ్రీధర్, పొతిరెడ్డి, ఉబెదుల్లా, తదితరులున్నారు.



రెబ్బెన : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

### గడప గడపకూ మ్యానిఫెస్టో స్టిక్కర్లు

కెరమెరి, నవంబర్ 2: గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతున్నది. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పల్లెల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా పని చేస్తున్నారు. పోస్టర్లు, స్టిక్కర్లు గడపగడపకూ అతికిస్తూ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తుండడంతో ప్రజల్లో ఆదరణ లభిస్తున్నది. ప్రతి పథకాన్ని ఇంటింటికీ వివరిస్తూ సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని కోరుతున్నారు. ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టో పత్రాలు ఇస్తున్నారు.

### బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

రెబ్బెన, నవంబర్ 2: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి కి ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ వాల్ పోస్టర్లు ఇంటి గోడలపై అతికిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, ఎంపీటీసీ పెసరి మధునయ్య, మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, సర్పంచ్‌లు చెన్న సోమశేఖర్, బొమ్మినేని అహల్యాదేవి, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాసగౌడ్, మదాసు రవీందర్, కో ఆప్షన్ మెంబర్ జొహిరొద్దీన్, బీఆర్ఎస్ మహిళ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు నవీన్‌జైస్వాల్, దుర్గం భరద్వాజ్, బొమ్మినేని శ్రీధర్, మన్యం పద్మ, రామడుగుల శంకర్, అప్పు, తదితరులున్నారు.

### ప్రచారం షురూ..

జైనూర్, నవంబర్ 2: మండలంలోని దుబ్బగూడ, భీంజీగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మి ప్రచారానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా గురువారం ప్రారంభించారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లతో ప్రచారం నిర్వహించగా, గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కోవలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెబుతున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాలా మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని కోరారు. పార్టీ మ్యానిఫెస్టోను వివరించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్ర భగవంత్‌రావ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు మడావి భీంరావ్, పెందోర్ లక్ష్మణ్, జన్నావార్ పవన్‌కుమార్, సతీశ్ ముండే, సమాధాన్, అఫ్రోజ్‌ఖాన్, మోయిన్, లక్ష్మణ్ పటేల్, శంకర్ కొలాం తదితరులున్నారు.



జైనూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు